# చెరువులు కబ్జా!

- తగ్గిపోతున్న నీటి నిల్వ సామర్థ్యం
- పట్టించుకోని అధికారులు



ఓజిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : భూముల ధరలు పెరగడంతో కొందరు సేద్యం పేరుతో చెరువులనే కబ్జా చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండ దండలు, నీటిపారుదల శాఖ అధికారుల అలసత్వం, అవినీతితో చెరువులు చిక్కిపోతున్నాయి. చెరువులు నీటి నిల్వ సామర్థ్యం తగ్గి భూములకు ఒక తడి పెడితే చెరువు నీరు ఖాళీ అవుతోంది. సాతునీటి సంఘాలు లేవు. చెరువులపై అజమాయిషీ లేదు. చెరువు మట్టి తోలకం, గోతులు, ఉపాధి పనుల పేరిట చెరువుల్లో మట్టి బయటకు తొలగి కుచించుకుపోతున్నాయి. దీనికితోడు అలుగులు పడుతున్నాయి. వేలాది ఎకరాల చెరువులు ఆక్రమణకు గురవుతున్నా నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఓజిలి మెట్ట ప్రాంతమైనా వర్షాధార చెరువులు ఒకదానికొకటి అనుసంధానమై ఉంటాయి. వర్షం నీటితో ఒక చెరువు నిండితే ఆ చెరువు నీరు దిగువ చెరువులకు వెళుతుంది. నాటి చెరువుల నిర్మాణం రైతులకు వరమైనప్పటికీ ఆక్రమణలతో నీటి సామర్థ్యం తగ్గిపోతోంది. నీటిపారుదల శాఖకు చెందిన చెరువులు, మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉన్నాయి. కొన్ని చోట్ల మైనర్ ఇరిగేషన్ చెరువులు 80 శాతం మేర ఆక్రమించి సాగు చేస్తున్నారు. ఇవి వర్షాధార భూములుగా మారాయి. చెరువుల్లో నీరు నిల్వ ఉంటే ఆ గ్రామంలో కూడా నీరు సమృద్ధిగా ఉంటుంది. వేసవిలో చెరువు నీరు ఖాళీ అవడంతో బోరు నీరు తగ్గిపోయి బ్లాక్‌జోన్‌గా మారుతుంటాయి. మండలంలోని ఓజిలి, కురుగొండ, ఇనుగుంట, తిరుమలపూడి, గ్రద్దగుంట, సగుటూరు, ఆరిమేనుపాడు చెరువుల్లో వేల ఎకరాల విస్తీర్ణం ఉంది. ప్రస్తుతం ఈ చెరువుల్లో వందల ఎకరాలు ఆక్రమించి సాగు చేస్తున్నారు. దీనిపై అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. చెరువులు సర్వే చేసి ఆక్రమణలు తొలగించి, పూడిక తీయిస్తే నీటి సామర్థ్యం పెరిగిగ్రామాల్లో వేసవిలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని రైతులు, స్థానికులు గుర్తు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఆస్తులు ఎవరైనా ఆక్రమిస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకునే వారని ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## రైతు ఆత్మహత్య ఘటనపై..
# విచారణ అధికారిగా రాజశేఖర్


పెనుమూరు తహశీల్దార్ కార్యాలయంలో మృతఇ చెందిన రైతు కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న రాజశేఖర్

చిత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: పెనుమూరు తహశీల్దార్ కార్యాయంలో శనివారం రైతు ఆత్మహత్య ఘనటలపై విచారణాధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌ను జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు.పెనుమూరు మండలం తిమ్మరాజుకండ్రిక గ్రామానికి చెందిన పి.రత్నంకు భూసమస్యకు సంభందించి శనివారం తహశీల్దార్ కార్యాయంలో రెవెన్యూ అధికారులతో రైతు పి.రత్నం వాగ్వివాదం చేస్తూ మృతిచెందిన విషయం విధితమే. ఈవిషయంపై స్పందించిన కలెక్టర్ ఈఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసిన నివేదిక సమర్పించాలని డీఆర్ఓ రాజశేఖర్‌ను ఆదేశించారు. పెనుమూరు రెవెన్యూ లెక్కాదాఖలాలలో పి.రత్నం అనేవ్యక్తికి సర్వేనెంబర్ 918-4 విస్తీర్ణంలో 2.52 ఎకరాల భూమిని తన పేరిట మార్పు చేయాలని అతను రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.అయితే రెవెన్యూ ఎ రిజిష్టర్ సర్వేనెంబర్ 918లో 9.88 ఎకరాల భూమి రిజర్వ్ ఫారెస్ట్‌గా నమోదైంది. అయితే ఈభూమిలో పి.రత్నం అనే వ్యక్తి పక్కా భవనంను కలిగివున్నాడు. 1974 సంవత్సరంలో సర్వే నెంబర్ 918-4 లోని 2.52 ఎకరాలు విస్తీర్ణం భూమికి ఎ.రత్నం ఏక్‌సాల్ పట్టా పొందినట్లు అమేరకు తన భూమికి డికెటీ పట్టా మంజూరు చేయాలని రైతు రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకున్నాడు. ఈభూమికి సంభందించిన సమస్య 1974 నుండి కొనసాగుతోంది. ఏక్‌సాల్ పట్టా పొందినట్లు పి.రత్నం చెపుతున్నప్పటికి ఇతనికి ఏక్‌సాల్ పట్టా మంజూరు చేసినట్లు కార్యాలయం రికార్డుల్లో నమోదు కాలేదు. ఈభూమిలో రత్నం సాగుచేసినట్లు గ్రామ లెక్కల్లో సైతం ఎలాంటి నమోదు చేయలేదు. ఫారెస్ట్ భూమికి సంభందించి తాము ఎలాంటి భూమి ఇవ్వలేమని రత న్నంకు స్పష్టం చేశారు. అప్పటి రెవెన్యూ అధికారులు ఈ భూమికి ప్రత్యామ్నాయంగా తాతిరెడ్డిపల్లె రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 46-1, 46-2 లో 2.07. 2.50 ఎకరాల భూమిని రత న్నంకు ఇచ్చారు. అయితే ఈభూమిని రైతు రత్నం డీసీసీబి బ్యాంకులో తనఖా వుంచి రుణం తీసుకుని చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు వేలం వేశారు. అలాగే అప్పటి ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల నివేదిక అధారంగా అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు ఈభూమిలో 25 మంది లబ్దిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేశారు. ఈమేరకు లబ్దిదారులు ఇళ్ళను నిర్మించుకుని నివాసం వుంటున్నారు. సర్వేనెంబర్ 918 కు సంభందించి 2.75 ఎకరాల విస్తీర్ణంలో ఇండ్లు 0.60 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భవనాలు, 2.13 ఎకరాలు ఇతరుల ఆదీనంలో సాగుభూమి 0.64 ఎకరాల విస్తీర్ణంలో పెనుమూరు- పూతలపట్టు ఆర్అండ్‌బి రోడ్డు, 3.06 ఎకరాల భూమి సాగుకు పనికిరాని భూమి, అలాగే 0.10 ఎకరాల్లో దేవస్థానం వున్నట్లు చిత్తూరు ఆర్డీఓ నివేదిక ఇచ్చారు.

అలాగే సర్వేనెంబర్ 918-4 విస్తీర్ణంలో 2.52 ఎకరాల భూమి ప్రిన్సి నల్ జూనియర్ పసివిల్ జడ్జి కోర్టులో ఇప్పటికి దావా నడుస్తోంది. ఈసంఘటనకు సంభందించి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహి ంచి నివేదిక సమర్పించాలని డీఆర్ఓ రాజశేఖర్‌ను ఆదేశించారు. ఈమేరకు ఆయన ఆదివారం పెనుమూరు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్ళి మృతి చెందిన రైతు రత్నం కుటుంబసభ్యులతో చర్చించారు. డీఆర్ఓ వెంట చిత్తూరు ఆర్డీఓ రేణుక, చిత్తూరు డీఎస్ ప సుధాకర్‌రెడ్డి, పెనుమూరు తహశీల్దార్ రమణి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పెద్ద శేషవాహనంపై..
# వరసిద్ధుని దివ్యతేజసం



కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం రాత్రి సిద్ధి బుద్ధి సమేత వరసిద్దుడు బంగారు పెద్దశేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ఉదయం చిన్న శేషవాహనసేవను నిర్వహించగా రాత్రి స్వామివారికి బంగారు పెద్దశేషవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మ వ ంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు రాత్రి దేదీప్యమా నంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను అలంకారమండపంలో వుంచి వేదపండితుల మత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధరకాల పుష్పాలతో మిరమిట్లు గొలిపేరీతిలో అలంకరించిన బంగారు పెద్దశేష వాహనంపై వుంచి రాష్ట్రంలోని ప్రఖ్యాత కళాకారులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా గ్రామస్థులు, భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్ర బాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి,సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# గణనాధునికి 'శివయ్య' పట్టువస్త్రసాలు బహూకరణ


శ్రీకాళహస్తి దేవస్థానం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న ఈవో, పాలకమండలి

కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అంద జేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు ఆదివారం శ్రీకాళహస్తీ దేవస్థానం ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు, ఏసీ ఎన్ఆర్.కృష్ణారెడ్డిలు ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. వీరు ఆదివారం కాణి పాకం చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబులకు అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరిన్ డెంట్‌లు కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్‌లతో పాటు శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి సభ్యులు,ఆలయ అధికారులు,అర్చకులు, వేదపండితుల పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఆర్తనాదాలు!

- క్షతగాత్రుల అసహనం
- ఆటో కారు ఢీకొని 20మందికి గాయాలు
- 5గురి ఆరోగ్య పరిస్థితి విషమం

చౌడేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ఏడుకొండల వాడికి తలనీలాలు చెల్లించి మొక్కు చెల్లించుకొని వస్తున్న భక్తుల ఆటో, కారు ఢీకొనగా 20మందికి గాయాలు కాగా వారిలో 4గురి ఆరోగ్య పరిస్థితి విషమించింది. గాయాల పాలైన వారిలో 10 మంది వరకు చిన్నారులున్నారు. వారందరినీ స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడంతో ఇక్కడ సిబ్బంది కొరత ఉండటంతో క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆసుపత్రి దద్దరిల్లింది... చౌడేపల్లిలో ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉండడన్నట్లుగా ఒకే సారి 20మంది క్షతగాత్రులు రావడంతో ఒకే ఒక సహాయకురాలు వైద్యసేవలందించింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి చంద్రా కాలనీ, నిమ్మనపల్లి మండలం పిటావారిపల్లి ఒకే కుటుంబానికి చెందిన 20 మంది తిరుమలేసుని దర్శనార్థ వెళ్ళి అక్కడ మొక్కలు చెల్లించుకొని ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. అదే విధంగా సోమలకు చెందిన ముగ్గురు వ్యక్తులు పుంగనూరులో తమ పనులు ముగించుకొని సోమలకు బయలుదేరారు. చౌడేపల్లి-తిరుపతి ప్రధాన రహదారిలో కడియాలకుంటకు సమీపంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో ప్రయాణి స్తున్న బిందు(5), నాగేశ్వరి(6), సోమి(4), రామ్ చరణ్ (2), చందన(5), రాఘవ (16), శిరీషా(8), సాలమ్మ(48), నక్షత్ర(3), శాంతమ్మ(42), చిరంజీవి (25), వెంకటరమణమ్మ (58), రాములమ్మ(47), వెన్నెల(9), స్నేహారెడ్డి(26), ప్రకాష్(24), వెంకట్రమణమ్మ(64), కారులో ప్రయాణిస్తున్న తేజ(25), రెడ్డినవీన్(22), మునీర్(24)లకు గాయాలయ్యాయి. వారిలో రాఘవ, వెంకట్ర మణమ్మ, సాలమ్మ, నక్షత్ర, ప్రకాష్ ఆరోగ్య పరిస్థితి విషమించింది. పగిలిన తలలు, విరిగిన కాళ్ళు, చేతులతో పలవురు తీవ్ర గాయాలపాలయ్యారు. అప్పటికే వినాయక నిమజ్జనాల హడావిడిలో వున్న ఎస్ఐ హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. అంబులెన్స్‌లు ఆలస్యమవు తాయని తెలిసిన ఆయన వెంటనే క్షతగాత్రులను తన వాహనంలో స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.



# మైనర్ బాలిక అత్యాచారం కేసులో... నిందితులు అరెస్టు

-రిమాండ్‌కు తరలింపు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవాతి: శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని కెవిబిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎంఏ రాజుల కండ్రిగ హరిజనవాడకు చెందిన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి ధర్మవరపు విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఈనెల ఒకటోతేదీకి జరిగిన సంఘటనకు సంబందించి వివరాలను వెల్లడించారు. కెవిబిపురం మండలం ఎంఏ రాజులకండ్రిగ హరిజన వాడకు చెందిన మైనర్ బాలికను ఇంటి నుంచి అపహరించుకుని వెళ్ళడంతో మైనర్‌బాలిక తల్లి పిర్యాదు మేరకు కెవిబిపురం పోలీస్‌స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసునమోదుచేసి విచారణ చేపట్టామన్నారు. ఈకేసుకు సంబందించి తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యక్ష్యంగా పర్యవేక్షిస్తూ కేసు తీవ్రతను బట్టి త్వరిత గతిన నిందితులను అరెస్టుచేయాలని ఆదేశించడంతో నారాయణవనం సర్కిల్ సిఐ ఎం.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో కెవిబిపురం ఎస్ఐ సునీల్‌కుమార్, పిచ్చాటూరు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మరియు నారాయణ వనం ఎస్ఐ పి.పరమేష్ నాయక్‌లతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం తమకు రాబడిన సమాచారం మేరకు కెవిబిపురం మండలం లక్ష్మిపురం గ్రామ సర్కిల్ రేణిగుంటకు వెళ్ళే మార్గంలో సంబందం ఉన్న పెరిందేశం హరిజనవాడకు చెందిన వి.అర్పుదం కుమారుడు వెట్టిసెల్వం అలియాస్ సెల్వరాజ్(20), టి.బత్తెయ్య కుమారుడు తలారిగుణ అలియాస్ గుణశేఖర్(29), టి.ప్రభ కుమారుడు తలారి అశోక్ (22)లను అరెస్టుచేసి విచారించగా ఎంఏ రాజులకండ్రిగ హరిజనవాడకు చెందిన మైనర్‌బాలికను ఇంటి వద్ద నుంచి బలవంతంగా పక్కనే ఉన్న మఠం గ్రామ స్మశాన వాటిక వద్దకు తీసుకుని వెళ్ళి బాలికను కొట్టగా బాలిక స్పృహతప్పిపడిపోగా గుణ అలియాస్ గుణశేఖర్ మరియు తలారి అశోక్‌లు అక్కడి నుంచి బయపడి పారిపోయారని, సెల్వం అలియాస్ సెల్వరాజ్ అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం చేసి తిరిగి తీసుకుని వచ్చి ఇంటివద్ద వదిలేసినట్లు నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.

ఈకేసును త్వరితగతిన దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసిన శ్రీకాళహస్తి డిఎస్‌పి డి.విశ్వనాథ్ మరియు అరెస్టు చేయ డంలో సహకరించిన నారాయణవనం సిఐ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐలు సునీల్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, పి.పరమేష్ నాయక్ మరియు సిబ్బంది ఎఎస్ఐ లోకనాథం, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమ రాజు, కానిస్టేబుళ్ళు విజయ కుమార్, గంగాధరం, అబ్దుల్ కలాం, ప్రభాకర్, భరత్ కుమార్, మహిళా పోలీసులు అరుణ, సంధ్య, ప్రమీల మరియు డబ్యుహెచ్‌జి మునియ మ్మలను తిరుపతి ఎస్‌పి అభినందిస్తూ రివార్డు ప్రకటిం చారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు వివరించారు.


నిందితుల అరెస్టు చూపుతున్న డిఎస్పీ విశ్వనాథ్, సమావేశంలో సిఐ, ఎస్ఐలు

# సెక్యూరిటి దాష్టికం..భక్తుల సంకటం

-అర్థరాత్రి తప్పతాగి భక్తులపై దాడి

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తున్న కొందరు సెక్యూరిటి సిబ్బంది తాము చట్టాలకు అతీతులమని, తాము ఏం చేస్తే అది చెల్లుబాటు అవుతుందని భావించి తప్ప తాగి హంగామా సృష్టిస్తున్నారు.ముఖ్యంగా డ్యూటీలో ఉన్న వారే కాకుండా డ్యూటీలో లేనపుడు కూడా యూనిఫారం ధరించి భక్తులపై దాడులకు దిగుతున్నారు. దిక్కులేకుండా గోపురాల వద్ద తలదాచుకుంటున్న బిక్షగాళ్ళపై తమ ప్రతాపం చూపుతున్నారు. ఇక దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద భక్తులు రోడ్డు పక్కన కునుకు తీస్తే వారిని నిద్రలేపి సవాలక్ష ప్రశ్నలతో సతమతం చేస్తున్నారు. వారు ఎదురు ప్రశ్నవేస్తే చితక బాదుతున్నారు. ఇదేమి చోద్యమంటే అర్బన్ సిఐ తాము యూనిఫారంలో ఉండి చెప్పేదే వింటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. శనివారం అర్థరాత్రి దాటిన తరువాత నలుగురు సెక్యూరిటి సిబ్బంది తప్ప తాగి శ్రీసిటికి చెందిన భక్తులపై సాగించిన దాష్టికానికి సాక్షాత్తు ట్రస్టుబోర్డు సభ్యుడే సాక్షి!**

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల భద్రత కోసం నియమించిన సెక్యూరిటి తాము రాజ్యేంగేతర శక్తులమని భావించిన కొందరు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి గోపురం బిక్షాల గాలిగోపురం, రెండవ గోపురం శివయ్య గోపురం వద్ద రాత్రి వేళల్లో సెక్యూరిటిలో కొందరు వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. శనివారం రాత్రి జరిగిన సంఘటనలకు జనం బెంబేలెత్తిపోగా,సాక్షాత్తు ధర్మకర్తల మండలి సభ్యుడే అవాక్కయ్యాడు. డ్యూటీలో లేని ఓ సెక్యూరిటి, ఆయనకు తోడు మరోకరు, డ్యూటీలో ఉన్న ఇద్దరితో కలసి రెండవ గేటు భక్తులపై సాగించిన దాష్టికం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు వచ్చే భక్తులు ఆలయం వద్ద నిద్రించాలని భావిస్తారు. ఈ నేపధ్యంలో శ్రీసిటి వద్ద సెక్యూరిటిగా పని చేసే ఓ మహిళా ఉద్యోగి తన కుటుంబసభ్యులు ఏడు మందితో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారు రెండవ గోపురం వద్ద నిద్రించుటకు పడకేలేసుకొని మాట్లాడుకుంటుండగా నలుగురు సెక్యూరిటి సిబ్బంది యూనిఫారాల్లో వచ్చి వివరాలు అడిగారు. వారు తమ వివరాలు చూపుతుండగా డ్యూటీలో లేని తప్ప తాగిన ఓ సెక్యూరిటి ఉద్యోగి స్పృతి మించాడు. మాటా మాటా పెరిగి, చేయి చేసుకున్నాడు.శ్రీసిటి భక్తుల బంధువు చొక్కా చించేసాడు. దాంతో అక్కడ బీభత్స వాతావరణం చోటు చేసుకుంది. సెక్యూరిటి దాష్టికానికి భయభ్రంతాతులైన వారు ఒకటవ గేటు బిక్షాల గాలిగోపురం వద్దకు పరుగులు తీసారు.దాంతో భయానక వాతావరణం చోటు చేసుకుంది.



**అవాక్కు అయిన ధర్మకర్తల మండలి సభ్యుడు:**

రాత్రి 11 గంటలు దాటిన తరువాత చోటు చేసుకున్న సంఘటన సమయంలో ఈ దారిన ధర్మకర్తల మండలి సభ్యుడు సాధనమునస్వామి వెళుతూ విచారించగా బాధితులు జరిగిన సంఘటనను వివరించారు. వెంటనే ఆతను దాష్టికానికి పాల్పడిన సెక్యూరిటిని వాకబు చేసి అవాక్కయ్యారు. డ్యూటీలో లేనపుడు ఎందుకుయూనిఫారం వేసుకున్నావని బోర్డు సభ్యుడు సెక్యూరిటిని నిలదీశారు. ఇంతలో ఈ దారిన రాత్రి గస్తీ తిరిగే పోలీసులు వచ్చారు.వారు ఇక్కడ పరిస్థితిని చూసి ఇరువర్గాలను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారు. మరి శివయ్య ఎప్పుడు ఇలాంటి వారిపై మూడో కన్నుతెరుస్తాడో వేచి చూడాలి.

# అంగన్‌వాడీ కేంద్రాల సరుకులు సూపర్‌వైజర్ ఇంటికి!

- ఐసిడిఎస్‌లో ఇష్టారాజ్యం



కుప్పంరూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల స ంరక్షణ కోస ం చేపట్టిన ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అదే శాఖలో పనిచేసే ఉద్యోగుల పనితీరు అత్యంత దారుణంగా మారిందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే బియ్యం, వంటనూనె, ఇతర సరుకులపై పర్యవేక్షణ లేకపోవడంతో వీటికి రెక్కలొచ్చి పడుతున్నాయి. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో విధిగా బాలింతలు, గర్భిణులు, బాలికలకు మధ్యాహ్న భోజన పథకం అందించాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజనం వండేందుకు అవసరమైన బియ్యం, వంటనూనె, కందిపప్పు, కోడిగుడ్లు ఇతర సరుకులను సరఫరా చేస్తోంది. రోజువారీ అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే బాలింతలు, గర్భిణుల సంఖ్యకు సరిపడా మధ్యాహ్న భోజనం వండాల్సి ఉంది. అయితే ఇక్కడ కూడా కొన్నిచోట్ల సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కార్యకర్తలను తమ చేతుల్లో ఉంచుకుని నిత్యావసర సరుకులు కాజేస్తున్నట్లు సమాచారం. ఆదివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీలంక కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఓ ఆటో నేరుగా డికెపల్లిలో నివాస ం ఉంటున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి ఇంటి వద్దకు వచ్చి ఆగింది. ఆటో ఆగగానే డ్రైవర్ తన ఆటోలో ఉన్న బియ్యం బస్తాలు 2, వంటనూనె ప్యాకెట్లు 10, కందిపప్పు పది ప్యాకెట్లను నేరుగా సూపర్‌వైజర్ ఇంటికి చేర్చేసి వెళ్లిపోయాడు. ఈ విషయం ' ప్రభాతవార్త' కంట పడింది. అయితే ఈవిషయ ంగా సూపర్‌వైజర్ లక్ష్మిని ప్రభాతవార్త వివరణ కోరగా శ్రీలంక కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఆటోలో తెచ్చిన బియ్యం, నూనె, కందిపప్పులను వడ్డిపల్లి, రాజీవ్ కాలనీ ప్రాంతాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాలకు తరలిస్తామన్నారు. అయితే సూపర్‌వైజర్ ఇంటికి ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించగా ఇక్కడ నుంచి మరో ఆటోలో తరలిస్తామని బుకాయించే యత్నం చేశారు. ఈ వ్యవహారం గత కొంతకాలంగా సాగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే సరుకులను కొంతమంది సూపర్‌వైజర్లు బకాసురులుగా మారి కొట్టేయడం దారుణమని పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యవహారాలపై అంగన్‌వాడీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం కొరవడినట్లు స్పష్టమవుతోంది. ఈ విషయంగా సిడిపిఓ అరుణశ్రీని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరేందుకు యత్నించగా ఆమె అందుబాటులో లేరు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో జీర్ణోద్ధారణ, నూతన విగ్రహ ప్రతిష్ట అష్టబంధన మహా

**పుత్తూరురూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో వెలసిన శ్రీ వల్లిదేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మహ కుంభాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయంలో ఉదయం విశ్లేష రెండవ కాల యాగపూజ విశేష హోమం, కొత్త శిలలు, ధనాధివాసం పూర్ణముతి దీపారాధన, విగ్రహ ప్రతిష్ట అష్ట బంధనం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు చేశారు. సాయంత్రం మూడవ కాలయాగ పూజ తత్వార్చన నాడీ సంధానం స్పష్ట పూర్ణహుతి దీపారాధన పన్నీరు తిరుమరీ విన్నపం కార్యక్రమాలు నిర్వహించారు.

**ఆలయంలో నేడు..** శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మహా కుంభాభిషేకం సంద ర్భంగా సోమవారం ఉదయం పున:పూజ నాలుగవ కాలయాగపూజ మహా పూర్ణహుతి యాత్రాదానం దీపారాధన కలిశాలు ఆలయ ప్రదక్షిణం అనంతరం ఉదయం 10 గంటలకు రాజగోపురంవిమానగోపురాలకుకుంభాభిషేకం,మూలవర్, పరివార మూర్తులకు కుంభాభిషేకం,12గంటలకు మహాభిషేకం, మధ్యాహ్నం



అన్నదానం, సాయంత్రంఉత్సవమూర్తికి విశేషఅలంకరణతో ఊంజల సేవ పురవీధు ల్లోఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారం పర్య ధర్మకర్త ఎం.సుందరం తెలిపారు.

## అదుపుతప్పిన మోటార్ సైకిల్..భార్యభర్తల మృతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి పోలీసు సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి-సూళూరుపేట మధ్యలోని సంతవేలూరు వద్ద ఆదివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాద సంఘటనలో గాయపడ్డ ఇద్దరు వైద్యచికిత్సల నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి యొందిందినట్లు 108 సిబ్బంది తెలిపారు. సూళ్ళూరుపేట సమీపంలోని కోళ్ళపేట గ్రామానికి చెందిన సాయి(32), చెంగమ్మ(30)లు భార్యభర్తలు. వీరు ఆదివారం వరదయ్యపాళెం మండలం మరదవాడలో సాయి అక్క వాళ్ళ ఇంటికి వెళ్ళి తిరిగి ద్విచక్రవాహనంలో వెళ్తుంగా వాహనం అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో ఇద్దరు తీవ్రగాయాలకు గురయ్యారు. వీరికి ఏడాదిన్నర బిడ్డ ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది హరీష్‌రెడ్డి, సిబ్బంది అక్కడకు హుటాహుటిన వెళ్ళడంతో ఏరియా ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. మృతదేహాలను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

## తెలుగుగంగ కాలువలో గుర్తు తెలియని శవం

**తొట్టంబేడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



మండలంలోని చిన్నసింగమాల వద్ద తెలుగుగంగకాలువలో ఆదివారం టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి శవాన్ని గుర్తించినట్లు సిఐ భాస్కర్ నాయక్, ఎస్ఐ మహేష్‌లు తెలిపారు. తెలుగుగంగ కాలువలో నీరు నిండుగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 65-70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి శవం లభించిందన్నారు. మృతుడు వైట్ కలర్ బనియన్, బ్రౌన్‌కలర్ డ్రాయర్‌ను ధరించి ఉన్నట్లు వివరించారు. బహుశా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వ్యక్తి అయి ఉండవచ్చునని భావిస్తున్నారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు భాస్కర్ నాయక్ వివరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రధానోత్సవం

**తిరుపతి(విద్య), సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



విద్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య రజని, డిపార్టుమెంటు ఆఫ్ హోంసైన్స్ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. పిఎంఆర్ గ్రూప్ అధినేత నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. విద్య పరిరక్షణ సమితి అధ్యక్షులుభాస్కర్,నరసింహులు, గంగవరం శ్రీదేవి, మన్యం నరసింహులు, ప్రధాన వక్తలుగా విచ్చేసారు.

## అధికారుల అలసత్వంలోనే మృతిచెందాడు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**




తనకు న్యాయంగా సక్రమించిన తన స్వాధీనంలో ఉన్న భూమిని ఇతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడాన్ని అడ్డుకుని తనకు అండగా నిలబడడానికి సగటు బడుగుజీవిరత్నం బోయెడు మదమెక్కిన అధికారులును అర్థిస్తూనే ప్రాణాలను త్యజించడం మానవత్వానికే తీరని కలంకం అని తెలుగుదేశంపార్టీ బిసి నాయకులు ఆరోపించారు. రత్నం మృతికి కారణమైన వారిపై హత్యకు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అలాగే విధి నిర్వహణలో అలసత్వం వహించిన అధికారుల ఆస్తులను జప్తుచేసి వాటిని రత్నం కుటుంబీకులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి నాయకులు మిన్నల్‌రవి, బీమాలభాస్కర్, మునిరాజయాదవ్, మణి, గోపాల్, వెంకటేష్, క్రిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తొండమనాడు ఉపాధ్యాయురాలికి అవార్డు

**శ్రీకాళహస్తిరూరల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సుజాతచవాన్ స్కూల్ అసిస్టెంట్‌గా సాంఘీక శాస్త్రాన్ని బోధిస్తున్నారు. ఆమెకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ ప్రకటించారు. ఆమెకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లాలోని తిరుపతిలో గల మహతి ఆడిటోరియంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సుజాత గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి, నెలవాయి,లో పనిచేసిన ఆమె ప్రస్తుతం తొండమనాడులో పని చేస్తున్నారు.

## అప్రమత్తతే ప్రమాద నివారణ



తిరుమలలో అగ్నిప్రమాదాలు జరగకుండా, జరిగినా నివారణ చర్యలపై దుకాణాదారులకు టిటిడి విజిలెన్స్, అగ్నిమాపకశాఖ ఆదివారం సాయంత్రం అవగాహన కల్పించింది.

***ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల***

## అమ్మవారి సేవలో అపోలో ఆసుపత్రి చైర్మన్!

**తిరుచానూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని ఆదివారం అపోలో ఆసుపత్రుల చైర్మన్ డా॥ప్రతాప్ సి.రెడ్డి తన కుటుబంతో కలిసి దర్శించుకున్నారు.వీరికి ఆలయ అధికారులు ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి,సూపరింటెండెంట్ శేషగిరి ఘన స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆశీర్వాదమండ పం వద్ద వేదాశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## నిత్యాన్న పథకానికి విరాళం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఆలయానికి సూళూరుపేట దేగల పాళంకుచెందిన దొంక వాస్తవ్యులు ఇ.శ్రీజదేనేష్‌రెడ్డి కుటుంబసభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకి రూ.2లక్షలు విరాళంగా అందజేసారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, శేష వస్త్రాలను అందజేసారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధులు:

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం మహారాష్ట్రకు చెందిన పశుసంవర్ధక,రెవెన్యూశాఖ మంత్రి డాక్టర్ రాధాకృష్ణవివేక్ పాటిల్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. అలాగే రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు కుటుంబసమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసారు. వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.వారికి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

## కన్నుల పండువగా వినాయక నిమజ్జనం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వినాయక చవితి సంబరాలు మిన్ను ముట్టుతున్నాయి.ఐదు రోజుల పాటు వీధుల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. ఆదివారం పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడు చోట్ల ఏర్పాటు చేసిన వినాయకుల్ని నిమజ్జనానికి శ్రీకారం చుట్టారు. ముత్యాలమ్మ గుడి ఆలయం ఎదురుగా, చేపల మండీల ప్రాంతం, సంతమైదానంలోని కోలా ఆనంద్ ఇంటివద్ద, షాదిమహల్ వద్ద, మరో చోట, కుమ్మర మిట్ట వద్ద ఉన్న వినాయకుల నిమజ్జనం కార్యక్రమాలను యువకుల సంబరాలు వర్ణనాతీతంగా సాగాయి.డిజె మ్యూజిక్, తప్పెట్లు మోతతో గణపతిబప్పా మోరియా అంటూ రంగులు కొట్టుకుంటూ ఊరేగింపు సాగించారు. ఈ కార్యక్రమాల్లో చంద్రశేఖర్, నాదముని, గురవయ్య, శివ, చిన్నా, శేఖర్, నాని, జయచంద్ర తదితరుల సారధ్యంలో నిమజ్జనం జరిగింది.

## విశ్వకర్మ మానవవాళికి ఆరాధ్యుడు..చంద్రబాబు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యదైవమైన విశ్వకర్మ జయంతిని పురస్కరిం చుకుని ఈనెల 17వ తేదీన నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేయాలని కోరుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీకి చెందిన విశ్వబ్రాహ్మణ నాయకులు ఆహ్వానించారు. తెలుగుదేశంపరాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతున్న తరుణంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకాచారి, డైరెక్టర్ దశరథాచారి, రాజంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌ఆచారి, సిద్దు తదితరులు చంద్రబాబును కలసి ఆహ్వానించారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉందని తెలుపుతూ విశ్వకర్మ సమస్త మానవాళికి ఆరాధ్యుడని తెలిపార

# తిరుపతి డివిజన్

## తెలుగుతమ్ముళ్ళకు పుష్పాంజలి

**-బాధ్యతలు నెరవేర్చిన ఆత్మబంధువు పులివర్తి నాని**

**చంద్రగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన తెలుగుతమ్ముళ్ళకు ఆదివారం జరిగిన కర్మక్రియలలో పార్టీలకతీతంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పాంజలి ఘటించారు. టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగపల్లి భాస్కర్, తెలుగుయువత మండల అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి (బన్నీ) గత నెల 23న ఒంగోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాటి నుండి నేటి కర్మక్రియల వరకు టిడిపి జిల్లా అధ్యక్షుడు, చంద్రగిరి ఇన్‌చార్జ్ పులివర్తి నాని బాధిత కుటుంబాలకు ఆత్మబంధువై నిలిచి తనవంతు బాధ్యతలను నెరవేర్చడం ద్వారా మరణించిన వారిపట్ల తన గుండెల్లో దాగివున్న అభిమానం వెళ్ళడయ్యింది. అంత్యక్రియల రోజున సైతం పాడెను ఆధ్యంతం శ్మశానవాటిక వరకు మోసి రుణం తీర్చుకున్నారు. ఆదివారం జరిగిన అంత్యక్రియలలో సైతం రెండు కుటుంబాల నడుమ అన్నీ తానైవ్యవహరించి తన బాధ్యతలను నెరవేర్చడం ద్వారా భాస్కర్, బన్నీలకు ఘన నివాళులర్పించారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన మహోత్సవం

**చంద్రగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



వాడవాడలా వెలసిన వినాయకుడికి విశేష పూజలు నిర్వహించిన ప్రజలు ఆదివారం 5వ రోజున గణేష్ నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడలా వెలసిన వినాయకుడు యువత కోలాహలం వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ సభ్యులు ఆలయా ల వద్ద అన్నదానాలు జరిపించడంతో పాటు 5వ రోజున యువత ఉట్లు కొట్టే సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించుకునేందుకు సహకరించారు. సిఐ ఓబులేష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు వంశీధర్, హిమబింధు తమ సిబ్బందితో నిమజ్జన మహోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయక పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భక్తితో టిటిడి ఉద్యోగులు వినాయక నిమజ్జనం

**తిరుపతి, సెప్టెంబర్ 4ప్రభాతవార్త:**



ఐదురోజులపాటు పూజలందుకున్న వినా యక స్వామి విగ్రహాన్ని ఆదివారం సాయం త్రం టిటిడి వినాయకనగర్ క్వార్టర్స్ నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమం లో టిటిడి ఉద్యోగసంఘ నాయకులు గో ల్కొండ వెంకటేశ్,దయాకర్, చొక్కలింగం, మురళీమోహన్,సురేష్,ఆనంద్, శ్రీనివాసులు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహరాజ్‌కిజై

**పుత్తూరురూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ వినాయక చవితి ఉత్సవాల సందర్భంలో భాగంగా మండపాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను ఆదివారం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు, అలంకరణలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేసి, సాయంత్రం యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతల కొడుతూ డప్పు వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం నత్తంగుంటలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కుప్పయ్య భౌతికగాయాన్ని సందర్శించిన మంత్రి సోదరుడు

**పుత్తూరురూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**



ఆదివాచం ఉదయం పుత్తూరు మండలం కైలాసపురం గ్రామంలో కుప్పయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి మృతదేహాన్ని మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయనతో పాటు వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అలాగేఉత్తరపుకండ్రిగవైసీపీ నాయకు డు నాగేంద్ర భార్య రాజమ్మ భౌతికాయాన్ని మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి సందర్శించారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం

**రేణిగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**



రేణిగుంట జీఎం వీధి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ప్రతిష్టించిన వినాయక విగ్రహాన్ని ఆదివారం శ్రీ అభయ వినాయక యూత్ సభ్యులు వైభవంగా నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం ఆర్ఎస్ చిట్స్ బీడీ బాలాజీ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని యూత్ సభ్యులు అందరికి వడ్డించారు. రేణిగుంట మండల జడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ నాగేషం, వైఎస్ఆర్ యూత్ నాయకులు ఎంజీ రాజేష్ అన్నదానంలో పాల్గొన్నారు. వీరిని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యకమ్రంలో శ్రీ అభయ వినాయక యూత్ ముఖ్య సలహాదారు జూలియన్‌రాజు, వార్డు మెంబరు ఈశ్వరి, రమణ, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి మోహన్, కోశాధికారి శంకర్, సభ్యులు ధనంజయనాయుడు, దినేష్, పవన్, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి దుప్పట్లు వితరణ!

**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



ఆదివారం స్థానిక కేశవాయన గుంటలోని మాతృశ్రీ వృద్ధాశ్రమానికి శ్రీ రామచంద్ర పుష్కరిణి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బలరామకృష్ణలు కలిసి ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్కాట్ మాట్లాడుతూ పేద వృద్ధులకు సేవ చేయడం ఆ దేవుడికి చేసినట్లేనని అన్నారు.అనంతరం బలరామ కృష్ణ మాట్లాడుతూ తమ అసోసియేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్,రామారావు,లక్ష్మీపతి,తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గణపతి నిమజ్జన వేడుకలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం కోలాహలంగా గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో గణపతి నిమజ్జన వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ. పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణపతి విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునేలా గణపతి విగ్రహాలను ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. ముఖ్యంగా నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్ఞానబోధ గణపతి ఈఏడాది ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆదివారం ఐదో రోజు రావడంతో పలు ప్రాంతాల్లోని వినాయ విగ్రహాలను యువత నిమజ్జన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రాహుకాలం ముందే ఉట్టికొట్టే కార్యక్రమాలను ఏర్పాటుచేసి నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు. తొట్టంబేడు మండలంలోని చిన్నసింగమాల తెలుగుగంగ కాలువ వద్ద, తంగేళ్ళపాళెం వద్ద ఉన్న తెలుగుగంగ కాలువ వద్ద విగ్రహాల నిమజ్జనం చేశారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తెలుగుగంగ కాలువ వద్ద బందోబస్తును ఏర్పాటుచేశారు. ముఖ్యంగా ఓటేరు కాల్వవీధి వద్ద ఏర్పాటుచేసిన గణపతి నిమజ్జనం కార్యక్రమంలో నిర్వాహకులు బాలు, ముని, మురళీ, మోహనకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎఎస్ఐ రియాజ్‌బాషా ఆధ్వర్యంలో పెట్రోలింగ్ పోలీసులు చర్యలుతీసుకున్నారు.

## సంకల్పసేవా సమితి వారిచే...
ఇంద్రావతమ్మకు ఉత్తమ టీచర్ అవార్డు




**తిరుపతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

కురబలకోట మండలం ముదివేడు సమీపంలో ఏపి ఆదర్శపాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎస్.ఇంద్రావతమ్మకు ఉత్తమ టీచర్ అవార్డును తిరుపతినగరంలోని జగజ్జీవన్‌రామభవనంలో సంకల్పసేవా సమితి ఆధ్వర్యంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు కలిపి 19మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఇందులో భాగంగా ఇంద్రావతమ్మను దుశ్శాలువతో సత్కరించి మెమొంటోను అందించి సత్కరించారు. ఈసందర్భం గా సంకల్ప సేవాసమితి అధ్యక్షులు ఎన్.రాజారెడ్డి మాట్లాడుతూ ఇంద్రావతమ్మ అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. ఆమె కృషిఫలితంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సుమారు 25 ఏళ్ళుగా ఉపాధ్యాయురాలిగా పనిచేసునతన్న ఇంద్రావతమ్మ ఎంతో మంది ఉత్తమ పౌరులలను తీర్చిదిద్దారని కొని యాడారు. ఉపాధ్యా యులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి నగరపాలక రెవెన్యూ అధికారి కెవెల్.వర్మ, రూయా ఆస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ భారతీ, విశ్రాంత ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాధరఎడ్డి, పుతూనతరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, రఫీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మ సేవలో వేమిరెడ్డి దంపతులు
సూళ్లూరుపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి, టీటీడీ బోర్డు సలహా మండలి సభ్యులు ప్రశాంతిరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన వారికి ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు శ్రీచెంగాళమ్మ గర్భగుడి గోపురానికి జరుగుతున్న బంగారు తాపడం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఓలేటి సత్యం, కళత్తూరు శేఖర్‌రెడ్డి, ముంగర శేషారెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి, జెట్టి వేణు, కొళవి రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా సాయిరెడ్డి
- నేడు పదవీ బాధ్యతలు స్వీకరణ

**మల్లాం (చిట్టమూరు), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన మల్లాం గ్రామంలోని శ్రీవళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్‌గా దువ్వూరు సాయిరెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు సాయిరెడ్డి ఎంపిక పట్ల పార్టీలకు అతీతంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఛైర్మన్‌గా ఎంపికైన దువ్వూరు సాయిరెడ్డి వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడమే కాకుండా మల్లాం గ్రామంలోని సీనియర్ వైసీపీ నాయకులు దువ్వూరు శేషరెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. ఇటీవల కరోనా కష్టకాలంలో ఫ్రెండ్లీ యూత్ తరపున అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించారు. ముఖ్యంగా గిరిజన, దళితులకు నిత్యావసర సరుకులు అందించడంతో పాటు కరోనా సమయంలో వారిని కంటికి రెప్పలా కాపాడిన ఘనత సాయిరెడ్డికే దక్కిందని చెప్పవచ్చు.

**నేడు ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం:**

శ్రీవళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా ఎంపికైన దువ్వూరు సాయిరెడ్డి సోమవారం ఆలయ ప్రాంగణంలో బాధ్యతలు చేపట్టను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ నాయకులతో పాటు మల్లాం గ్రామ ప్రజలు, మండల ప్రజలు హాజరు కానున్నారు. ఏదిఏమైనా చిన్న వయస్సులోనే సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవ చేసుకునే భాగ్యం సాయిరెడ్డికి లభించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రజతోత్సవ గణేశ్ ఉత్సవాలు
- పలువురు షార్, శ్రీసిటీ ప్రముఖులకు సన్మానాలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

ఈ సారి రెండేళ్ల అనంతరం వినాయక చవితి ఉత్సవాలు పలుచోట్ల అంగరంగ వైభవంగా



నిర్వహిస్తున్నారు. శ్రీహరికోట ఉద్యోగులకు కేంద్రమైన సూళ్లూరుపేటలోని షార్ బస్టాండు ప్రాంతంలో వినాయక ఉత్సవాలను కన్నులపండువగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 31న ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారంతో మరింత ఘనంగా జరుగుతున్నాయి. 8వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జైగణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బైరి పార్థసారధిరెడ్డి తెలిపారు. ఆయనతో పాటు గతంలో శ్రీహరికోటలో నివాసం ఉన్న సూళ్లూరుపేట ప్రాంత వాసులు ఈ ఉత్సవ కమిటీలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పట్టణ ప్రముఖులను కూడా కలుపుకొని తడ, శ్రీహరికోట, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాలకు చెందిన పలువురిని ఎంపిక చేసుకొని సన్మాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. షార్ బస్టాండ్ సెంటర్‌లో విగ్రహం పెట్టి పూజలు చేయడం ఇప్పటికి 25 సంవత్సరాలైందని, ఈ కారణంగా మరింత ఉత్సాహంగా ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీరు తమ ఉత్సవాలకు విశిష్ట అతిథులుగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, షార్ డైరెక్టర్ రాజరాజన్, కంట్రోల్ శ్రీనివాసులురెడ్డి, పలువురు విశ్రాంత షార్ శాస్త్రవేత్తలను కూడా ఆహ్వానించారు. తడ ప్రాంతానికి సంబంధించి శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కన్నాబిరామ్, పలువురు ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించారు. ప్రతిరోజు తెలుగు రాష్ట్రాల్లో పేరు తెచ్చుకున్న కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. గత రెండురోజులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఈ ఉత్సవాలలో పాల్గొని నిర్వాహకులను ఉత్సాహపరిచారు. 8వ తేదీ ఉట్టి పండగతో పాటు వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహిస్తామని జైగణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చెప్పారు.

## ముడుపులందుకొని దీవించు గంగమ్మా...!
**బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



ముడుపులు స్వీకరించి మమ్ములను చల్లంగ చూడమ్మా అంటూ భక్తులు గంగమ్మ చెంత ప్రణవి ల్లారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఉదయం నుంచి సాయంత్ర వరకు అమ్మవారి క్యూలైన్లలో యాత్రీకుల రద్దీ కనిపించింది. కొండ దినాన్ని పురష్కరించుకొని ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేకాభిషేకం, అలంకరణ నిర్వహిం చారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనా డుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయప్రాంగణం గంగమ్మనామస్మరణతో మార్మోగిం ది. ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్ర మౌళి, అధికార సిబ్బంది భక్తులకు సేవలందించారు.

# 32 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రబృందం - ప్రపంచ దేశాల్లో ఎన్‌బీకేఆర్ విద్యార్థులు

**కోట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



చదువులమ్మ చెట్టు నీడలో వారంతా 32 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్నారు. వారంతా కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం ఒకే వేదికపై చేరారు. కుటుంబ సమేతంగా తరలి వచ్చారు. ఆ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆ నాడు చదువుకున్న తరగతి గదులను కలియతిరిగారు. వారు ఏ రంగాల్లో స్థిరపడ్డారో ఒక్కొక్కరుగా వేదికపైకి వచ్చి పరిచయం చేసుకున్నారు. 1987-90 సంవత్సరంలో డిగ్రీ బీఎస్సీ, బీఏ, బికాం డిగ్రీ కోర్సులు పూర్తి చేశారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మేనేజర్ కోటంరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థల విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారని చెప్పుకొచ్చారు. తామంతా పైకి చేరుకోవడానికి కారణం ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో ఉన్న క్రమశిక్షణే ప్రధానమన్నారు. ఆ క్రమశిక్షణే తాము ఈ స్థాయిలో ఉండటానికి కారణమని పేర్కొన్నారు. ఆమహానేత, పద్మశ్రీనేదురుమల్లి బాలకృష్ణారెడ్డి స్థాపించిన ఈ కళాశాల లేకపోతే తాము ఈ స్థాయికి చేరుకునే వారం కాదన్నారు. అనంతరం పలువురు గురువులు మాట్లాడుతూ ధర్మం, న్యాయం, చట్టాలనుఎల్లప్పుడూ గౌరవిస్తూ భావితరాల ప్రజలకు ఆదర్శంగా నిలవాలనికోరారు. అనంతరం మాజీ గురువులైన ఖాన్, కృష్ణమోహన్, మధుసూదన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, రమణయ్య, రాజగోపాల్‌రెడ్డి, బోధనే తరసిబ్బంది, చెందోడు ఉపసర్పంచ్ నారపరెడ్డి జయచంద్రశేఖర్‌రెడ్డి, రఘురామయ్య తదితరులు సన్మానించారు.

## కాణిపాకంలో నేడు (సోమవారం)

ఉదయం : అభిషేకం మరియు చిలకవాహనం సేవ
ఉభయదారులు: కాణిపాకం ఆర్యవైశ్యులు.
సాయంత్రం : వృషభవాహనసేవ

**ఉభయదారులు :** కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చిత్తూరు శాలివాహన వంశస్థులు.
సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పొందూరి హరి ప్రసాద్ ఒంగోలు వారిచే ధార్మికోపాన్యాసము, 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పెరుమాళ్ళపల్లె, ఇందుమతి వారిచే హరికథ, 2 గంటల న ఉండి సాయంత్రం 4 గంటల వరకు చిత్తూరు గిరింపేట ఎన్.మునిరత్నం వారిచే భక్తిగీతాలు, 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తొడతర చంద్రయ్య, కడప ఎన్.విజయశాంతి వారిచే భరతనాట్యం, 9 గంటల నుండి 12 గంటల వరకు విరాటపర్వం పౌరాణిక నాటక ప్రదర్శన, గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి కోలాటాలు వంటి కార్యక్రమాలు.

## గణనాధునికి శాస్త్రసోక్తంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం
-కిక్కిరిసిన భక్తజనం

**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**





కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన చిన్న, పెద్ద బంగారు శేషవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాధుల నుండి వేలాదిగా తరలివచ్చిన కమ్మవ ంశస్థులు స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు. వీరు రాష్ట్రంలోని ప్రముఖ కళాకారుల కోలాటాలు, చెక్కభజనలు, విచిత్ర వేషధారణ, పలు రకాల నృత్యాలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు, మంగళవాయిద్యాలు నడుమ స్థానిక మణికంఠేశ్వరాలయం నుండి సుమారు 1000 కలశాలతో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకారమండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వుంచి వేదపండితుల మంత్ర ఘోష నడుమ అష్టోత్తర శత కలశాలలోని పాలతో ఘనంగా అభిషేకించారు. అలాగే పలు రకాల సుగంధ ద్రవ్యాలతోనూ అభిషేకించి చతుర్వేద పారాయణం గావించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఈసందర్భంగా వేదపండితులు మంత్రపుష్పం గావించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెంటెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణలు
**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**









కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన చిన్న శేషవాహనసేవ, బంగారు పెద్ద శేషవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే ఆలయంలో చేపట్టిన ప్రత్యేకాలంకరణ ఎంతో ఆకట్టుకుంది. ఈమేరకు ప్రధాన ఆలయంలోని, అన్వేటిమండపం, అలంకారమండపం, సుపథమండపంలను వివిధరకాల పుష్పాలు, అరటిచెట్లు, మామిడితోరణాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. అలాగే ఆలయంలోని బంగారు ధ్వజస్థంభాన్ని స్వదేశీ, విదేశీజాతి పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఈఅలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆన్వేటి మండపంలో గుమ్మడికాయలు, క్యారెట్, బీటురూట్, కరివేపాకు, దోస తదితర కూరగాయలతో తయారుచేసిన వివిధ రకాల స్వామివారి రూపాలు భక్తులను విశేషంగా అకట్టుకుంది. ప్రధానంగా గుమ్మడి కాయలతో తయారు చేసిన వినాయకుని ప్రతిమలు మరింతగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభంకు స్వదేశీ, విదేశీ జాతి పుష్పాలతో చేపట్టిన అలంకరణ మరింతగా ఆకర్షణగా నిలిచింది. ఇదిలా వుండగా ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన శేషవాహనసేవకు వివిధ ప్రాంతాలనుండి ఉభయదారులు, భక్తులు ఆలయంకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు ఎటు చూసినా భక్తజన సందోహంతో కాణిపాకం నిండిపోయింది. ఆలయంలోని కూలైన్లన్ని కిటకిటలాడాయి. అలాగే కాణిపాకం ఆలయ పరిసరాలన్ని భక్తజన సందోహంతో నిండిపోయింది.

## రత్న బోయుడిది ప్రభుత్వ హత్యే!
-25 లక్షల పరిహారం చెల్లించాలి
-టిడిపి వడ్డెర సాధికార సమితి డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



నిరుపేద రైతు అయిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రత్న బోయుడి మరణం చాలా బాధాకరమని, ఈ ప్రభుత్వం తగిన న్యాయం చెయ్యనందునే అతను గుండెపోటుతో మరణించాడని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని టిడిపి వడ్డెర సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ కన్వీనర్ కోనంగి శ్రీరాములు ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండల రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణం పోయేలా చేసిందని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం ఒక సామాన్య రైతు మరణానికి కారణమయ్యారని ధ్వజమెత్తారు. అతని మరణానికి కారణమైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రంలోని వడ్డెరల ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తన భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడంతో న్యాయం జరగక మానసిక క్షోభతో మృతి చెందిన రత్న బోయుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు 25 లక్షల రూ॥ల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి న్యాయం జరగనిపక్షంలోరాష్ట్రవ్యాప్తంగాపెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మనవడి మృతదేహం కోసం ఎదురు చూస్తూ..తాత తిరిగిరాని లోకాలకు..
**గంగవరం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**







ఉన్నత విద్య కోసం విదేశాల్లో చదవడానికి వెళ్ళిన మనవడు ఆకస్మికంగా మృతి చెందడం, చివరి చూపు కోసం ఎదురు చూసి చూసి మనోవేదనకు గురై ఓ తాత మృతి చెందిన సంఘటన ఇది. మండలంలోని కీలపట్లకు చెందిన మునెమ్మ రామచంద్రయ్యల కుమారుడు సుబ్రమణ్యం తన భార్యతో కలిసి బెంగళూరులో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. సుబ్రమణ్యం కుమారుడు గిరీష్ కుమార్ (21) స్కాట్‌లాండ్‌లో ఎంఎస్ చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆగస్టు 19న గిరీష్ కుమార్ స్కాట్‌లాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటి నుండి మృత దేహం కోసం తల్లిదండ్రులు తాత ఎదురు చూస్తున్నారు. గరీష్‌కుమార్ మృతి చెంది 20 రోజులు గడుస్తున్న పార్థీవదేహం స్వగ్రామానికి రాకపోవడంతో తాత రామచంద్రయ్య మనవడి మృతదేహం కోసం ఎదురు చూసి మనోవేదనతో శనివారం మృతి చెందాడు. రామచంద్రయ్యకు మనవడిపై ప్రేమానురాగాలు ఎక్కువగా ఉండేవి. మనవడి మృత్యువాత పడ్డాడన విషయం తెలిసినప్పటి నుండి తీవ్ర మనోవేదనకు గురైనాడు. అప్పటి నుంచి సమయానికి భోజనం చేయక మనవడి మృతదేహం కోసం ఎదురు చూస్తూ ప్రాణాలు వదిలాడు. ఉన్నత చదువుల కోసం కన్నవారిని వదిలి విదేశాలకు వెళ్లి ఇలా ప్రమాదంలో ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడం, మనోవేదనతో తన తండ్రిని కూడా కోల్పోయిన సుబ్రమణ్యంను చూసి గ్రామస్తులు కన్నీళ్ల పర్యాతం అవుతున్నారు.

## పాఠశాలకు వెళితే విద్యార్థులకు షాక్
- నిర్లక్ష్యం నీడలో ట్రాన్స్‌కో విధులు
- ఎగువ వనదుర్గాపురం ఎంపియుపి పాఠశాల పరిస్థితి

**పాలసముద్రం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



ఎక్కడైనా పాఠశాలలో విద్యార్థులు ప్రశాంత వాతావ రణంలో విద్యనభ్యసించడానికి వెళ్తారు. అయితే పాలసముద్రం మండలం ఎగువ వనదుర్గాపురం గ్రామంలోని ఎంపియుపి పాఠశాలకు విద్యనభ్యసించ డానికి వెళ్ళిన విద్యార్థులకు విద్యుత్ షాక్ కొట్టే పరిస్థితి పొంచి వుంది. ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది. ఎగువ వనదుర్గాపురం ఎంపియుపి పాఠశాల ఆవరణలోని ట్రాన్స్‌కోకు సంబంధించి రెండు విద్యుత్ స్తంభాలు వున్నాయి. కొద్ది పాటి వర్షం కురిసి పాఠశాల ఆవరణ కొంత తేమ అయితే విద్యార్థులకు విద్యుత్ షాక్ కొడుతోంది. విద్యుత్ స్తంభాలకు సమీపంలోనే విద్యార్థుల మరుగుదొడ్లతో పాటు వంట గది వుండటంతో అక్కడికి నిత్యం విద్యార్థులు, వంట పనివారు వెళ్ళాల్సి వస్తోంది. అయితే తేమ వున్న సమయాల్లో అటువైపు వెళితే విద్యార్థులు, ఇతరులకు విద్యుత్ షాక్ కొడుతోంది. పాఠశాల ఆవరణలో విద్యుత్ స్తంభాలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో ఆ స్తంభాల నుండి విద్యుత్ సరఫరా భూమిలోనికి వస్తుండటంతో కొద్ది పాటి వర్షం పడితే విద్యార్థులను అటు వైపు వెళ్ళకుండా పాఠశాల ఉపాధ్యాయులు జాగ్రత్తలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై పలుసార్లు ట్రాన్స్‌కో అధికారులను కలిసి విన్నవించినప్పటికీ ట్రాన్స్‌కో అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు. ఇకనైనా ట్రాన్స్‌కో అధికా రులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా పాఠశాల ఆవరణలోని విద్యుత్ స్తంభాలను ఇతర ప్రాంతానికి తరలించి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్య అభ్యసించడానికి తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## భక్తుల సేవకు మేము సైతం! -స్థానికులకు అవకాశమిచ్చిన టిటిడి
**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**



దాదాపు రెండుసంవత్సరాల తరువాత తిరుమలకొండపై భక్తుల మధ్య దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనుం డటంతో తరలివచ్చే అశేషభక్తకోటికి సేవలందించేం దుకు ఈ ఏడాది తిరుమల స్థానికులకు టిటిడి అవకాశం కల్పించింది. తొమ్మిది రోజులుపాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఊరేగించే ఉదయం, రాత్రి వేళల్లోనేగాక నిరంతరాయంగా ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో అవసరమైన సేవలందించే భాగ్యం తిరుమలవాసులకు దక్కనుంది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. సాధారణంగా తిరుమలకొండ నిత్యకల్యాణంపచ్చతోరణంగావిరాజిల్లుతూ ప్రతిరోజూ సేవలు జరుగుతుంటాయి. అలాంటిది ఏడాదికోసారి తొమ్మిదిరోజులుపాటు 16 వాహనాలపై మలయప్ప ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచేగాక విదేశాల నుంచి కూడా భక్తులు లక్షలాదిగా పెద్దసంఖ్యలో విచ్చేస్తారు. ఇంతమందికి అసౌకర్యం లేకుండా వేలాదిమంది శ్రీవానిసేవకులు, పోలీసులు, వైద్యులు, టిటిడి ఉద్యోగులు, స్కౌట్స్‌గైడ్స్ ఇతరత్రా సేవల్లో బాగస్వాములవుతారు. భారీగా చేరుకునే భక్తులకు నిరంతరాయంగా సేవచేసుకునే భాగ్యం శ్రీవారిసేవకులకు టిటిడి కల్పిస్తోంది. బ్రహ్మోత్సవాల్లో మాఢవీధుల్లో అందించిన సేవలకుగాను చివరిరోజు 10వరోజు సేవలో పాల్గొన్నవారందరికీ శ్రీవారి దర్శనంతోబాటు లడ్డు, వడ అందిస్తారు. ఇదీ స్వామివారికి చేసేసేవ అని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 7 నుండి ఎస్వీయూలో వజ్రోత్సవాలు!
-నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు
-5వ రోజు భారీ ర్యాలీ
-ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు ద్వారకనాథరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**



ఎస్వీ యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10వ తేదీ వరకు సాంఖ్యకశాస్త్రం 60 ఏళ్లు(1962-2022) పూర్తి చేసుకున్న సందర్భంగా 5 రోజుల పాటు వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వజ్రోత్సవాల కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు డా॥చింతల ద్వారకనాథరెడ్డి, కన్వీనర్ ప్రొ॥పి.రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ వజ్రోత్సవాల సందర్భంగా నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు, ధర్మనిధి ఉపన్యాసాలతో పాటు విద్యార్థులకు ప్రత్యేక వర్క్ షాపులు నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల్లో భాగంగా 7,8 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు, 9న ధర్మనిధి ఉపన్యాసాలు, 10న పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ప్రొ॥సిఆర్.రావు 102వ జన్మదిన వేడుకలతో పాటు, పూర్వ విద్యార్థుల సన్మానాలు, అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. 10వ తేదీన శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమానికి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ మాజీ ఛైర్మన్ బిమల్‌రాయ్, ఎస్వీయు, మహిళా యూని వర్సిటీల విసిలు కె.రాజారెడ్డి, డి.జమున హాజరవుతారన్నారు. ఎస్వీయూలో సాంఖ్యక శాస్త్రం విభాగంలో చదివిన పూర్వ విద్యార్థులంతా తప్పక హాజరయ్యి వేడుకల్లో పాలుపంచు కోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకలుకు హాజరయ్యే వారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారికి భోజన, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వారు వివరించారు. ఈ సమావేశంలో డా॥వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీఅసిస్టెంట్‌ప్రొఫెసర్ డా॥బి.హరి మల్లిఖార్జునరెడ్డి, సాంఖ్యకశాస్త్ర విభాగాధిపతి డా॥సరోజమ్మ పాల్గొన్నారు.